














## జిల్లాలో పలువురు కానిస్టేబుళ్ల బదిలీ

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 20, ప్రభాతవార్త** జిల్లాలో 12 మంది కానిస్టేబుల్‌లను బదిలీ చేస్తూ ఎస్పి కృష్ణకాంత్ ఆదిఆరం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ కాబడిన కానిస్టేబుల్‌లను వెంటనే రిసీవ్ చేయాలని ఆయా స్టేషన్ల అధికారులను ఎస్పి ఆదేశించారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 20, ప్రభాతవార్త** మండలం మిక్కిలింపేట గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమానికి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రావడం జరిగింది. యల్లాయపాలెం మాజీ సర్పంచ్ బడుగు శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.కోవూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేయడం ప్రశాంతి రెడ్డికే సాధ్యమైందని కొనియాడారు.

## నేడు ఎమ్మెల్యే బుచ్చికి రాక



**బుచ్చి అక్టోబర్ 20 ప్రభాతవార్త** కోవూరు నియోజకర్గం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సోమవారం ఉదయం 9.30 నిమిషాలకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ను బుచ్చి ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించనున్నట్లు సీనియర్‌నాయకులు బత్తల హరికృష్ణా తెలిపారు. ఈకార్యక్రమానికి మండలం లోని టిడిపినాయకులు,కార్యకర్తలు,ప్రజలు తరలి రావలని పిలుపునిచ్చారు.

## ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం : కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 20, ప్రభా తవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో టిడిపి నా యకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. 20 లక్షల రూపాయిలు నిధుల తో సిసి డ్రైన్ పనులను ప్రారంభిం చా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజుల పాటు పల్లె పండగ కార్యక్రమం ఉంటుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 18 గ్రామాల్లో 2 కోట్ల రూపాయిల నిధులతో రోడ్లు, డ్రైయిన్లు, మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వ గ్రామపంచాయితీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని విస్మరించిందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, ఎంపిపి, బూడిద విజయ్ కుమార్ యాదవ్, జడ్పి కోఆప్షన్ మెంబర్ షేక్ అల్లాభక్షు, సర్పంచ్ తీరి వీధుల పోలయ్య, టిడిపి నాయకులు రాపూరు చంద్రశేఖర్, అన్నం సుధాకర్ గౌడ్, పముజుల గోపాలయ్య ఆరెద్దుల మని, పెళ్లూరు రవీంద్ర దయాకర్, గుంజి రవి, చీమల సుధాకర్, తూళ్లూరు పెంచలయ్య, తుళ్లూరు మల్లికార్జున్, తుళ్లూరు రామయ్య, తిప్పిన కామాక్షయ్య, పడవల మురళి, పెరుశెట్టి శ్రీనివాసులు, పి. పుట్టయ్య, పముజుల సురేంద్ర, దబ్బుగుంట వెంకటేశ్వర్లు, మన్నవరపు వెంకటేశ్వర్లు, మన్నవరపు సూకర్, బట్టా కార్తీక్, ఎల్లసిరి మస్తాన్, రాజేష్, పాణెం సునీల్, బండ్ల గోపాలయ్య, తిరకాల వెంకటేశ్వర్లు, రాపూరు రవి, పులికొండ గిరిబాబు, రాపూరు రవి కుమార్, మారుబోయిన వెంకటేశ్వర్లు, తాడి సీనయ్య, అంకయ్య బిజేపి నాయకులు పముజుల సురేష్, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెలే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిక



**కందుకూరు, అక్టోబర్ 20, ప్రభా తవార్త** కందుకూరు మండలం పందలపాడు గ్రామంలో 20 కు టుంబాల వారు వైసీపీ పార్టీ వీడి కందుకూరు శాసనసభ్యులు ఇం టూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వా రందరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికి తగిన గుర్తింపు ఉంటుందని, పాత, కొత్త నాయకులు అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు కూనం సుబ్బారెడ్డి, గోచిపాతల మోషే, రామాల కృష్ణారెడ్డి, కూనం రామకృష్ణారెడ్డి, కంజుల వెంకటరామిరెడ్డి, కంజుల రామచంద్రారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నూకసాని బాలాజీ



**కందుకూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త** వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెం గ్రామంలో డేగా మాలకొండయ్య, కొండమ్మ కుమారుడు వివాహ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టరన నూకసాని బాలాజీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, జనిగర్ల నాగరాజు, మాజీ సర్పంచ్ ఇంటూరి రంగారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మనికే కొండయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో యువకుడి మృతి



**దుత్తలూరు,అక్టోబర్ 20,ప్రభాతవార్త:** దుత్తలూరు మండలంలోని బండ కింద పల్లి గ్రామంలో గల ఒక క్రషర్ లో క్రేన్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పి సురేష్ విద్యుత్ షాక్ తో మృతి చెందారు.దుత్తలూరు ఎస్సై ఆదిలక్ష్మి తెలిపిన వివరాల మేరకు బద్వేలు మండలం చెన్నంపల్లికి చెందిన పి సురేష్ బండ కింద పల్లి గ్రామంలో గల క్రషర్లు గత కొన్ని నెలలుగా ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో పైన ఉన్న విద్యుత్త తీగలు గమనించకపోవడంతో అతను ఆపరేట్ చేస్తున్న క్రేనుకు విద్యుత్ తీగలు తగిలి క్రింద పడిపోయారని అక్కడున్న కార్మికులు వెంటనే ఉదయగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.జరిగిన సంఘటన మీద కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు.

## ఇకనైనా మారండి.. మీ బతుకులు మార్చుకోండి



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా, కేడీలుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు ఆదివారం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై రంగనాథ్ గౌడ్ కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా వివిధ కేసుల్లో ఉన్న వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అటువంటి వారు పాత జీవితానికి స్వస్తి చెప్పి తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఇటువంటి వారు దౌర్జన్యాలకు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కరిగిపోతున్న తిప్ప.. చోద్యం చూస్తున్న అధికారులు



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలోని ఈ ఎర్ర తిప్ప ఒక ఐకాన్‌గా గతంలో నుంచి నిలుస్తుంది.అయితే ఇటీవలకాలంలో ఈ తిప్ప అక్రమార్కుల చరలోపడి పూర్తిగా కరిగిపోయింది. ఈ తిప్పను అక్రమంగా అక్రమార్కులు రాత్రి వేళల్లో తరలించుకుపోతున్నా సంబంధిత శాఖలో ఇసుమంతైనా స్పందన లేదు. గతంలో గ్రావెల్‌కు పూర్తిగా డిమాండ్ ఏర్పడడంతో గత ప్రభుత్వం నుంచి ఇటీవల కాలం దాకా రాత్రి వేళల్లో ఈ తిప్పలో ఉన్న గ్రావెల్‌ను అక్రమంగా తొలచివేసి రియల్ ఎస్టేట్ దారులు తమ పబ్బం గడుపుతున్నారు. గతంలో ఎంతో కాలంగా ఈ ప్రాంతానికి ఒక గుర్తింపుగా ఉన్న ఈ తిప్ప ప్రస్తుతం పూర్తిగా కరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎర్రతిప్పను అక్రమార్కుల చెర నుంచి కాపాడేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయండి



నెల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త-వైద్యం పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూచించారు. ఆదివారం నగరంలోని కొత్తూరు అంబాపురం వద్ద ఉన్న రామకోటయ్య నగరంలోని కొత్తూరు అంబాపురం వద్ద ఉన్న రామకోటయ్య నగర్‌లో మండల బీజేపీ కార్యాలయాన్ని నూతనంగా మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత బీజేపీలోకి రావాలి కందికట్ల ఆకాంక్షించారు. దేశంలో మహత్తర కార్యక్రమం చేయాలన్న యువతదే కీలక పాత్ర మహత్తర కార్యక్రమం చేయాలన్న యువతదే కీలక పాత్ర అనేది గుర్తుంచుకోవాలన్నారు. బీజేపీ కార్యకర్తలు మహిళా మోర్చా నాయకులు స్థానిక ప్రజాసమస్యల పరిష్కారం కోసం కార్యాలయం ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళండి, వంశీధర్‌రెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్తూరు సమీప ప్రాంత కార్యకర్తలు ఒక చోట కలుసుకునేందుకు అందరికి అందుబాటులో బీజేపీ కార్యాలయం ఏర్పాటు చేయడం మంచి పరిణామమని బీజేపీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, వంశీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక నాయకులు ఎప్పుడు జిల్లా నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తూరు మండల అధ్యక్షులు వీరస్వామి, కరణం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.




## నేడు మెగా రక్తదాన శిబిరం



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కోవూరు తాలూకా కార్యాలయ ప్రాంగణంలో భారీస్థాయిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ఆయన మాటాడుతూ ఈ సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇటువంటి సామాజిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా పోలీసు అధికారుల సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యువత , సంఘ సేవకులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని దీనిని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకులు గోగినేని శివరామయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెలే



**కందుకూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త** కందుకూరు మండలం అనంతసాగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగినేని శివరామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం సాయంత్రం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పెళ్లకూరు



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త** మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, జోన్-1 కోఆర్డినేటర్ అయిన పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పలు విషయాలను చర్చించారు.

## కోటి రూపాయిలు పక్కదారి :ఎమ్మెల్యే



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 20, ప్రభాతవార్త** ఉత్తమ పంచాయితీగా ఎంపికైన మిక్కిలింపేట పంచాయితీకి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంగా కోటి రూపాయిలను గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయమంటే గత ప్రభుత్వం ఆ నిధులను పక్కదారి పట్టించడం దారుణమని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డివెల్లడించారు. మిక్కిలింపేట అంతర్గత రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే రావడంతో ఆమెకు మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు ఏళ్ళు ఎటువంటి అభివృద్ధికి నోచుకోని గ్రామాలలో దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమగ్ర ప్రణాళికను రూపొందించారు. అధికారం చేపట్టిన నాలుగు నెలలోని సంక్షేమ పథకాలుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబును అభినందించారు. అదే విధంగా పల్లె పండుగ కార్యక్రమంలో తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపిడిఓ సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు అమరేంద్రరెడ్డి, మండల ఇంచార్జి మంగమూరు శ్రీహరి రెడ్డి, జీవన్ శేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కోడూరు బుచ్చిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, తువ్వారా ప్రవీణ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, సుమంత్ రెడ్డి, మల్లికార్జున్, యల్లాయపాలెం మాజీ సర్పంచ్ బడుగు శ్రీనివాసులు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నెల్లూరు సిటి నాయకులతో చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి జిల్లా సెక్రటరీ మాభాషా నెల్లూరు నగర నియోజకవర్గంలోని 52వ డివిజన్ వైసిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సిటీలో వైఎస్ఆర్‌సిపి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. పార్టీ కోసం పనిచేసి వారిపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తే మా దృష్టికి తీసుకురాఆలని తెలిపారు. నాయకులు అన్ని విధాల కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను కలిసిన మాలేపాటి



**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మాలేపాటి వివరించారు. ఎక్సైజ్ శాఖా మాత్యులు కొల్లు రవీంద్ర కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**దుత్తలూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి తో కలిసి ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ దుత్తలూరు మండలం లోని దుత్తలూరు, నర్రవాడ, కొత్తపేట పంచాయతీ లలో పాల్గొన్నా రు. దుత్తలూరు, నర్రవాడ, కొత్తపేట గ్రామాలలోరి అంతర్గత సిసి రోడ్లకు శిలాఫలకాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించి సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభ ద్వారా తెలుసుకున్న గ్రామ సమస్యల పరిష్కారానికి పంచాయతీ అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నారు. నియోజకవర్గంలో 22 కోట్ల 40 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తే సహించేది లేదని తెలిపారు కలిసికట్టుగా ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకువెళ్దాం అని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, ఆర్థికంగా దారుణమైన స్థితిలో నిలబెట్టిందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే నేరవేర్చడం జరుగుతుందని, నిరుద్యోగ సమస్యను నిర్మూలించుట కొరకు ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కును ముఖ్యమంత్రి ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నారని నియోజకవర్గంలో ప్రతి ఒక్క కుటుంబం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని ప్రతి ఒక్క ఆడపడుచుకు అండగా ఉంటానని, అధికారులకు అందిన ప్రతి సమస్యను సత్వర పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ నెల 26 నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకకొని సభ్యత్వమును పొందవలసినదిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పివీ రత్నం, బిజెపి తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఐఏఎస్ అకాడమీ ప్రిన్సిపాల్‌కు సంస్కృతి భూషన్ అవార్డు



**నెల్లూరు, అక్టోబరు20 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక గోమతి నగర్‌లోని నారాయణ ఐఏఎస్ అకాడమి ప్రిన్సిపాల్ , ప్రముఖ కవి, రచయిత్రి డాక్టర్ కే. సరోజదేవికి జాతీయస్థాయి సంస్కృతి భూషన్ అవార్డును అందుకున్నారు. నగరంలోని స్థానిక డికేడిగ్రీ కళాశాలలో ఆదివారం అఖిలభాతర జాతీయ భాషా సమే ్మళనం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు సంబందించిన కవులు, రచయితలు హాజరుకాగా విక్రమసింహపురి విశ్వవిద్యాలయం విసీ విజయభాస్కర్, సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వీరేంద్ర సింగ్‌లు పాల్గొని అవార్డును ప్రధానం చేశారు. కాగా భాతరీయ బాషా సాహిత్యంలో పలు సేవలు అందించినందుకు గానూ సరోజదేవికి ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల ఏజిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న సరోజదేవికి జాతీయస్థాయి అవార్డు రావటం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఆమే మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని కోరారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబర్20ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం 16083క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 59.562 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 40, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరదకాలువకు 10వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నా రు. ప్రస్తుతం 97.946మీటర్ల మేర నీటిమట్టం నమోదైనట్లు జలాశయం అధికారులు తెలిపారు.

## సూపర్‌సిక్స్ త్వరలో అమలు

### నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

**నెల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త-వైద్యం** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు నాయుడు త్వరలోనే అమలు చేయనున్నాడని, ఆయన బాటలోనే ఆత్మకూరు నియోజకవర్గ అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి తెలిపారు. ఆదివారం సంతపేటలో ఉన్న ఆనం క్యాంపు కార్యాలయంలో చేజర్ల మండల పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, చేజర్ల మండలంలో చేపట్టాల్సి న అభివృద్ధి పనులు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులు, కార్యకర్తలకు ఆనం దిశ నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాడని తెలియజేశారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాలు మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని రామ నారాయణరెడ్డి అన్నారు. రైతుల సంక్షేమ లక్ష్యంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున మైనర్ ఇరిగేషన్ పనులను చేపట్టనున్నాం. ప్రతి మండలంలో ఒకటిన్నర కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పనులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించారు. మంత్రి ఆనం దేవాదాయశాఖ మంత్రిగా భగవంతునికి సేవ చేసుకునే అదృష్టం రావడం చాలా సంతోషం. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి



కృషి చేస్తున్నానన్నారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలన్నారు.

## నేటి నుండి పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

### జిల్లా ఎస్పి కృష్ణకాంత్

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 20, ప్రభాతవార్త** జిల్లాలో సోమవారం నుండి పోలీసు అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, వాటి విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ కోరారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కార్యక్రమాల వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 21 నుండి 31వ తేది వరకు పోలీసు అమర వీరుల వారోత్సవాలను నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ సిద్ధమైంది. విధి నిర్వహణలో అనువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర నిధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల స్మృతి దినం సందర్భంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన అనంతరం ర్యాలీ నిర్వహి స్తారు. 22 నుండి 31 వరకు సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తుల అణిచివేత, పోలీసుల త్యాయం, పరాక్రమాలు కనపరిచే పోలీసు ధైర్యసాహసాల చిత్రాలను జిల్లా వ్యాప్తంగా సినిమా హాళ్లలో, స్థానిక కేబుల్ టివిలలో ప్రదర్శింపనున్నారు. ఈ నెల 26, 27 జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌తో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్‌ల స్థాయిలో ఓపెన్ హౌస్‌లు నిర్వహించనున్నారు. పోలీసులు నిత్యం వినియోగించే సాధనాలు, పరికరాలను ప్రదర్శించి విద్యార్థులు, ప్రజలకు అవగాహన చేయనున్నారు. పోలీసు స్టేషన్ల రికార్డుల నిర్వహణ గురించి తెలియజేయనున్నారు. పోలీసుల దర్యాప్తుల్లో కీలక భూమిక పోషించే బిడి టీం, డాగ్స్ బృందం విన్యాసాలు ప్రదర్శించనున్నారు. 27వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా చర్చా వేదికలు, వక్తృత్వపు పోటీలు నిర్వహించనున్నారు. ఈ నెల 28న జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సామాజిక సేవను చాటనున్నారు. ఈ నెల 31న ఏక్తా దివస్ సందర్భంగా సమైక్యత భావాన్ని చాటుతూ ప్రజల సహకారంతో జిల్లా వ్యాప్తంగా సమైక్యతా పరుగు నిర్వహించనున్నారు.



## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది

- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించండి
- పార్టీ సభ్యత్వంలో కోవూరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపండి
- నాయకుల మధ్య సమన్వయం దిశగా కృషి చేయండి
- తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయండి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త** మహానేత ఎన్టీఆర్ 42 ఏళ్లకు ముందు స్థాపించిన తెలుగు దేశం పార్టీని ఎన్ని ఒడిదుకులు, అవకోధాలు ఎదు రైనా ఈ నాటికి స్థిరంగా ఉందంటే చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం, కార్యకర్తల అంకితభావమే కారణమన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కనపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావాల్సి న బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈనెల 26వ తేదీ నుండి నిర్వహించనున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి నాలుగు నెలల వ్యవధిలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీలో భాగస్వాముల్ని చేయాలని కోరారు. రానున్న పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో పార్టీని తిరుగులేని శక్తిగా మలిచేందుకు చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికిమనం అండగా నిలవాల్సి న అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొంది స్తున్న విషయాన్ని ఆమె స్థానిక నాయకులకు వివరించారు. స్థానికంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కొత్త పాత నాయకుల మధ్య సమన్వయం దిశగా కృషి చేయాలని పార్టీలోని సీనియర్లను కోరారు. ఏదీ ఏమైనా సభ్యత్వ నమోదులో కోవూరు నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపేలా నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీ సభ్యత్వానికి సంబంధించిన విధి విధానాలను వివరిస్తూ 100 రూపాయలు చెల్లించి సాధారణ సభ్యత్వం తీసూఉకోవచ్చన్నారు. సాధారణ సభ్యత్వం రెండేళ్లకు ఒక సారి రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే సభ్యత్వం ఉన్న వాళ్లు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. 1 లక్ష రూ పాయలు చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకుంటే పార్టీలో ఉన్నంత వరకు శాశ్వత సభ్యత్వం వర్తిస్తుందన్నారు. కార్యకర్తలు ఎవరైనా ప్రమాదశాత్తు మరణిస్తే 5లక్షల భీమా అందుతుందని, తక్షణ సాయంగా అంత్యక్రియల ఖర్చులకు 10 వేలు పార్టీ నుంచి అందుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మనం అందరం పని చేసి పార్టీని బలోపేతం చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యత్వ నమోదు నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు కార్తీక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్‌రెడ్డి, బుచ్చి టీడీపీ రూరల్ మండల అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, కొడవలూరు మండల టీడీపీ అధ్యక్షులు అమరేంద్రరెడ్డి, విడవలూరు టీడీపీ అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, కోవూరు టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, రాష్ట్ర టీడీపీ బీసీ సాధికారిక అధ్యక్షులు పీఎల్ రావు, టీడీపీ నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, మంగమూరు శ్రీహరిరెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, అడపాల అనీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**కందుకూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కందుకూరు మండలంలోని పందలపాడు పంచాయతీలో 10.06 లక్ష రూపాయలు నిధులతో కోవూరు పంచాయతీలో 24.45 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని విస్మరించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరని నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారం ఇచ్చారని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వసంక్షేమ పథకాలు అందజేస్తామని, రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీకి ఇబ్బంది లేకుండా సాగర్‌జలాలను త్వరలోనే అందజేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు లోకేష్ బాబు, నియోజకవర్గ ప్రజల సహకారంతో కందుకూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పంచాయతీ రాజ్ డీఈ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ రతన్ జ్యోతి, ఎమ్మా ర్వో ఇక్బాల్, పార్టీ నాయకులు కూనం సుబ్బారెడ్డి, గోచిపాతల మోషే, రామాల కృష్ణారెడ్డి, కూనం రామకృష్ణారెడ్డి, కంజుల వెంకటరామిరెడ్డి, కంజుల రామచంద్రారెడ్డి, చుంచు హరిబాబు, నాదెళ్ల వెంకటరమణయ్య, నాదెళ్ల మాధవ రావు, రామారావు, రవికుమార్, బుస్సా రెడ్డి, కృష్ణారెడ్డి, అన్ని గ్రామ పార్టీఅధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## ప్రమాదాల అంచున కనిగిరి రిజర్వాయర్





**బుచ్చి అక్టోబర్ 20 ప్రభాతవార్త** పెన్నాడెల్టా వరప్ర సాదిని అయిన కనిగిరి రిజర్వాయర్ ప్రమాదల అంచున ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా కనిగిరిరిజర్వాయర్ ఆలనాపాలన పట్టించుకున్న నాధుడులేదు .ప్రస్తుతం రిజర్వాయర్ దట్టమైన ముళ్ళ పొదల మధ్య దయనీయంగా కనబడుతుంది. ఏటా ఇరిగేషన్ శాఖ వారు రెగ్యుటేలర్లు, క్రష్ట్‌గేట్లు అన్ని మరమ్మతులు చేసి ఆయిల్ వేయడం లాంటివి చేసేవారు. గత

### లీకేజిలతో వృదా అవుతున్న నీరు

కొన్ని సంవత్సరాల నుండి అలా చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం కనిగిరి రిజర్వాయర్ 16 అడుగులు నీటి మట్టం ఉండగా క్రష్ట్‌గేట్లు (ముంబాయి కలుజులు) వద్ద లీకేజి ద్వారా నీరు పెద్దఎత్తున వృదా అవుతుంది. ఇరిగేషన్ అధికారులు దీనిని పట్టించుకున్న దాఖలాలు లేవు. నవంబర్ నెల మనకు తుపాన్ మా సంగా గుర్తిస్తారు. ఆ సమయంలో వర్షాలు అధికంగా పడి చెరువుకు వరద ఉధృతి ఎక్కువ అయితే ఆసమయంలోగేట్లు మొరాయిస్తే ఇబ్బందులు తప్పవు. ఇరిగేషన్ అధికారులు ఇకనైనా స్పందించి రేడియల్‌గేట్లు, అన్నిరిజర్వాయర్‌కి సంబందించిన అన్ని గేట్లుఒక్కసారి పరిశీలించి. ముళ్ళ పొదల మధ్య ఉన్నకనిగిరి రిజర్వాయర్‌ని కాపాడాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## డ్వాక్రా వివోఏలను తొలగిపోవాలని బెదిరిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

**బిట్రగుంట, అక్టోబరు 20 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్వాక్రా పొదుపు గ్రామ సమాఖ్య అధ్యక్షులను స్వచ్ఛందంగా తొలగిపోవాలని బెదిరిస్తున్నారని వారి తరపున న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు హెచ్చరించారు. మండల కేంద్రమైన బోగోలులో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల ఎపియంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అధికారి ఆయా గ్రామాల్లో గ్రామ సమాఖ్య అధ్యక్షులను స్వచ్ఛందంగా తొలగిపోవాలని లేదా రాజీనామా చేయాలని లేకపోతే గ్రామాలలో ఏదో ఒక అభియోగాన్ని మోపి తొలగిస్తామని హెచ్చరించడం తగదన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న క్షేత్ర సహాయకులను కూడా ఇదే విధంగా హెచ్చరించారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా చాలిచాలని జీతాలతో పబ్బం గడుపుకుంటున్న వారిపై రాజకీయ కక్షతో వేధించడం సరైన సాంప్రదాయం కాదన్నారు. వీరిపై వేధింపులు మానుకోకపోతే వారికి న్యాయం చేసేందుకు కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు.

## దస్తగిరమ్మ కుటుంబానికి కోటి రూపాయలు సాయం అందించాలి

**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త :** కడప జిల్లా బద్వేల్ గోపవరం మండలం అటవీ ప్రాంతంలో విద్యార్థిని దస్తగిరమ్మకి నిప్పంటించి మృతికి కారణమైన విఘ్నేష్‌ను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని నూర్‌బాషా దూదేకుల ముస్లిం హక్కుల సాధన సమితి అధ్యక్షులు షేక్ షాన్‌వాజ్ డిమాండ్ చేశారు. బద్వేల్ పట్టణంలోని రామాంజనేయనగర్‌కు చెందిన దస్తగిరిమ్మ ఇంటర్ చదువుతుందని తెలిపారు. అటవీ ప్రాంతంలో విద్యార్థిని దస్తగిరమ్మకి విఘ్నేష్ నిప్పంటించాడని తెలిపారు. విద్యార్థి కడప రిమ్స్ వైద్యశాలలో తుది దాకా పోరాడి మరణించిందని తెలిపారు. ఈ ఘటనపై నూర్‌బాషా దూదేకుల సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసిందన్నారు. బాధిత కుటుంబానికి తక్షణమే కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని కోరారు.

## టిడ్కో గృహాలను సందర్శించిన సిపియం నేతలు



**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలో మద్దూరుపాడు టిడ్కో గృహాలను ఆదివారం సిపియం నాయకులు సందర్శించారు. అక్కడ వున్న నివాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టిడ్కో గృహాల రోడ్లన్ని జలమయమయ్యాయన్నారు. ఇంట్లో నుండి బయటకు వస్తే మోకాలికిపైగా నీళ్లలో నడవాల్సి వస్తుందని నివాసితులు గగ్గోలు పెడుతున్నారన్నారు. కొన్ని ఇళ్లు ఉరుస్తున్నాయన్నారు. పాములు ఇళ్లలోకి వస్తున్నాయని టిడ్కో గృహ నివాసితులు బెంబేలెత్తిపోతున్నారన్నారు. కొన్ని ఇళ్ల మీటర్ల బోర్డుల్లోకి నీళ్లు రావడంతో రెండు రోజులుగా కరెంటు కూడా లేదన్నారు. ఇళ్ల చుట్టు పిచ్చిగడ్డి మొక్కలు వున్నందున విష పురుగుల ప్రభావం ఎక్కువగా వుందని నివాసితులు ఆందోళన చెందుతున్నారన్నారు. చీకటి పడితే పెద్దలు, పిల్లలు భయంగుప్పెట్లో వున్నారన్నారు. టిడ్కో గృహాలలో వసతులు కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలం చెందారన్నారు. పేదల ఇంటి కల నీళ్ళ పాలైందని విమర్శించారు. ఈ గృహాల చుట్టు ప్రహరీ గోడ లేకపోవడంతో పాముల బెడద ఎక్కువగా వుందన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి టిడ్కో గృహాలలో సమస్యల్ని పరిష్కరించాలని లేకుంటే ప్రజలతో ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు జి.మధుసూదన్‌రావు, టి.కృష్ణయ్య, పి.తిరుపాలు, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా విక్రమ సింహపురి యూనివర్శిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు




**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త :** విక్రమ సింహపురి యూనివర్శిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీలలో టేబుల్ టెన్నీస్ ఉమెన్స్ సింగిల్స్‌లో విన్నర్‌గా జవహర్ భారతి డిగ్రీ కళాశాల, రన్నర్‌గా విఎస్‌యు సికె కళాశాల విజయం సాధించింది. డబుల్స్‌లో విన్నర్స్‌గా జవహర్ భారతి డిగ్రీ కళాశాల, రన్నర్స్‌గా డిఆర్‌డబ్ల్యు కళాశాలలు విజయం సాధించాయి. బ్యాడ్మింటన్ పోటీలలో ఉమెన్స్ విభాగంలో విన్నర్స్‌గా జనెక్స్ కళాశాల, రన్నర్స్‌గా కెసిడిసి కళాశాల, డబుల్స్‌లో విన్నర్స్‌గా జనెక్స్ కళాశాల, రన్నర్స్‌గా డికెడబ్ల్యు కళాశాల విజయం సాధించాయి. బ్యాడ్మింటన్ మెన్స్ విభాగంలో విన్నర్స్‌గా జవహర్ భారతి కళాశాల, రన్నర్స్‌గా కెసిడిసి కళాశాల, డబుల్స్‌లో విన్నర్స్‌గా జవహర్ భారతి డిగ్రీ కళాశాల, రన్నర్స్‌గా కెసిడిసి కళాశాలలు నిలిచాయి. కబడ్డీలో విన్నర్స్‌గా ఆత్మకూరు కళాశాల, రన్నర్స్‌గా శ్రీ సాయి డిగ్రీ కళాశాల నిలిచాయి. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యానాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలేరుగుంట గిరిజనులకు అన్నదానం



**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త :** హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కాలేరుగుంట గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఘనీబాషా మాట్లాడుతూ కావలి పట్టణ కొత్తబజారు నివాసి స్వర్గీయ పేరూరి లక్ష్మీకాంతమ్మ ప్రథమ వర్థంతి సందర్భంగా ఆమె కుమారులు పేరూరి శివప్రసాద్, లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, సుమన్‌ల దాతృత్వంతో గిరిజనులకు అన్నదానం చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు షేక్ చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కావలి రెవెన్యూ సబ్ డివిజన్‌లో వర్షపాతం వివరాలు

**కావలి, అక్టోబరు 20 ప్రభాతవార్త :** కావలి రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలోని మండలాలలో ఆదివారం వర్షపాతం నమోదైన వివరాలు ఇలావున్నాయి. ఈ డివిజన్‌లోని జలదంకిలో 27.2 యంయం, కావలిలో 21.6 యంయం, బోగోలులో 17.2 యంయం, కలిగిరిలో 73.4 యంయం, వింజమూరులో 53.4 యంయం, దుత్తలూరులో 68.4 యంయం, దగదర్తిలో 74.2 యంయం, అల్లూరులో 30.8 యంయం. విడవలూరులో 12 యంయం, కొడవలూరులో 13.6 యంయం వర్షపాతం నమోదైంది.

## వివాహ కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెం గ్రామంలో దేగా మాలకొండయ్య, కొండమ్మ కుమారుడు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షులు మనికే కొండయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పొదలకూరు మండల విస్తరణాధికారిగా దేవరాల బాలకృష్ణయ్య



**పొదలకూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** పొదలకూరు మండల పంచాయితీ విస్తారణాధికారిగా (ఈఓపిఆర్డి) దేవరాల బాలకృష్ణయ్య నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న దొరబాబు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇనుకుర్తి పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న దేవరాల బాలకృష్ణ విస్తరణ అధికారిగా, ఎంపిడిఓ డివి నరసింహారావు నియమించారు. బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణయ్య మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు.

## అమ్మవారి సన్నిధిలో అన్నదానం



**విడవలూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రం ఎలగాలమ్మగుంట గ్రామ దేవతగా వెలసి ఉన్న ఎలాగలమ్మా తల్లికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అర్చనలు పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## ద్విచక్రవాహన దారులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



**సీతారామపురం అక్టోబర్ 20 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని ఎస్ఐ శివకృష్ణారెడ్డి సూచించారు. సీతారామపురంలో స్దానిక చెక్‌పోస్టు సమీపంలో ద్విచక్రవాహనాల తనీఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా ఎస్‌పి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ప్రతి రోజు మండలంలో ద్విచక్రవాహన తనీఖీలు నిర్వహిస్తామన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**మనుబోలు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఇంత భారీ ఎత్తున రక్తం ఇచ్చిన దాతలు అందరికి డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కోదండరాంపురం సీఆర్‌రెడ్డికళ్యాణ మండపంలో పోలీసు అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21వ తేదీ జరుపుకోనున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం పొదలకూరు సీఐ రాంబాబు, ఎస్సై శివరాకేష్, ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆటో డ్రైవర్లు స్థానిక యువత పాల్గొని రక్తాన్ని దానం చేయడం విశేషం. ఈ సందర్భంగా డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు శిబిరాన్ని సందర్శించి అభినందించారు. అలాగే సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం ఉదయం రక్తదాన శిబిరాన్ని పరిశీలించి రక్తం ఇచ్చిన వారిని ప్రశంసించారు. అలాగే సీఐ రాంబాబు కూడా ఇంత పెద్ద ఎత్తున స్పందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. రక్తదాన శిబిరం విజయవంతం కావడానికి కారకులైన ప్రతి ఒక్కరికి ఎస్సై శివ రాకేష్ కృతజ్ఞతలు చెప్పారు. రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్ సిబ్బంది, టీడీపీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, పిడూరు సర్పంచ్ తిక్కవరపు వెంకురెడ్డి, రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్, అక్కంపేట టీడీపీ నేత ఏలూరు కోదండరామిరెడ్డి, దనేకుల రఘు రామానాయుడు, కలికి రమేష్‌రెడ్డి, శివుడు రాజా గౌడ్, చింతల వెంకటేశ్వర్లు, పుట్ట మస్తాన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నివాస గృహాల మధ్య మద్యం షాపులు వెలుస్తుండటంతో స్థానికులు ఆందోళన



**గుడ్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నివాస గృహాల మధ్య షాపులు వెలుస్తూ ఉండటంతో ఆ ప్రాంతంలో మహిళలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నివాస గృహాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయరాదని, మద్యం షాపులు ఏర్పాటు చేస్తే మహిళలు పలు ఇబ్బందులకు గురి అవుతారని ఆందోళన చేయడంతో పాటు సంబంధిత శాఖ అధికారులకు వినతిపత్రం అందించాలని చూస్తున్నారు. బడాయిమెట్ట సెంటర్ అతి సమీపంలో నివాస గృహాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగిస్తున్నామని రేపటి నుండి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందోనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాస గృహాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేస్తుంటే అధికారులు, ప్రజల ఇబ్బందులను పట్టించుకోరా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల ఇబ్బందులను గమనించి నివాస గృహాల మధ్య మద్యం షాపులను ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు, మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్య తీసుకోవాలని కోరుతున్నారు. గుడ్లూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మద్యం షాపు ప్రధాన రహదారిపై నిత్యం ప్రజలు రాకపోకలు, వాహనాల రద్దీ ఉన్న విషయం అందరికి తెలిసిందే. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.

## టీడీపీ నేత మహేష్‌రెడ్డిని పరామర్శించిన చేజర్ల



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు జి. మహేష్‌రెడ్డి శనివారం దుండగుల దాడిలో గాయపడి నెల్లూరులోని జీకే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఆదివారం మహేష్‌రెడ్డిని.. జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పరామర్శించి దాడికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్, మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మైపాడు బీచ్‌లో మహిళ ఆత్మహత్య



**ఇందుకూరుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని మైపాడు సముద్రంలో నెల్లూరు కిసాన్ నగర్‌కు చెందిన అన్నం ప్రమీల ఆత్మహత్యకు పాల్పడింది. ఆదివారం ఉదయం ఒడ్డుకు కొట్టుకు రావడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్సై నాగార్జునరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి అనంతరం ఎస్సై మాట్లాడుతూ కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణమని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో సమస్యలపై అధికారులు స్పందించాలి



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని ఎన్ఎస్ఆర్ కాలనీలో ఆశించిన మేర రోడ్లు లేవని, సైడు కాలువలు లేక ఈ కాలనీ వాసులు వర్షాకాలంలో తీవ్ర అవస్థలు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రమణయ్య, ఉపాధ్యక్షులు డి. కామేశ్వరరావులు పేర్కొన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని ఎన్ఎస్ఆర్ కాలనీలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం ప్రత్యేక సమావేశం కమిటీ కార్యదర్శి బొమ్మి విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలనీల్లో ఆశించిన మేర ప్రజలకు మౌలిక వసతులు లేవని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ కాలనీని వారు సందర్శించాలన్నారు. అనంతరం నూతన కమిటీని 70 మందితో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి వేకుల లక్ష్మయ్య, అధ్యక్షుడు తలపల పెంచలయ్య, తదితరులు ఉన్నారు.

## సిమెంటు రోడ్డు కబ్జా



**ఇందుకూరుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలో వైసీపీ నాయకులు గంపల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి యధేచ్ఛగా పంచాయతీకి సంబంధించిన సిమెంటు రోడ్డును ఆక్రమించి రోడ్డు స్థలంలో తనకు సంబంధించిన గేదెలను కట్టేస్తున్నాడని స్థానికులు పంచాయతీలో ఫిర్యాదు చేశారు. స్థానికులు నడిచేందుకు కూడా స్థలం లేకపోవడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కావున పంచాయతీ అధికారులు, ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమించిన రోడ్డు స్థలాన్ని సదరు కబ్జాదారుడి నుండి విడిపించి కబ్జా దారుడిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## కోడిపందాల స్థావరాల పై పోలీసుల దాడులు



**ఉదయగిరి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని జి చెరువు పల్లి గ్రామ శివారులలో కొన్ని రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా జరుగు తున్న కోడిపందాల స్థావరాల పై ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి దాడులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లా దుతూ విశ్వసనీయ సమాచారం మేరకు మరిపాడు ఎస్ సీతా రాంపురం ఎస్ఐ లతో కలిసి కోడిపందాల రాయుళ్ల తప్పించుకోటానికి వీలు లేకుండా మూడు వైపుల నుండి దాడుల్లో నిర్వహించి పక్క ప్రణాళికతో వారిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను రెండు కోడిపుంజులను పది బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు సూచనల మేరకు దాడులు నిర్వహించామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా కోడిపందాలు పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. పట్టుబడిన వారి మీద కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఉదయగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మర్రిపాడు సీతారాంపురం పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాచండీ యాగం



**దగదర్తి, అక్టోబరు 20 ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలో వెలసియున్న శ్రీ దుర్గా భవాని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం మహాచండీ యాగం నిర్వహించారు. ఈ యాగానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఈ యాగం చేస్తే శత్రు బాధలు, ఆరోగ్య సమస్యలు, మనశ్శాంతి కలుగుతాయని భక్తుల నమ్మకం. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి యాగం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** గ్రామ దేవతగా వెలసి వున్న శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం అర్చనలు, అభిషేకాలు వైభవంగా చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అదే విధంగా రాత్రి అమ్మవారికి పులంగి సేవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. అనంతరం భజన భక్తమండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొర్నగిరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో బియ్యం పంపిణీ



**విడవలూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మండలం చౌకచర్ల గిరిజన కాలనీలో ప్రజలు ఇటీవల కురిసిన వర్షాలకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో పంచాయితీ మాజీ సర్పంచ్ సమాధి కృష్ణవేణి ఆదివారం 15 గిరిజన కుటుంబాలకు బియ్యం, ఇంటి సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారికి అవసరమైన సదుపాయాలను వెంటనే అందించడం గొప్ప విషయమని తెలియజేశారు. ఎమ్మెల్యేగా కోవూరు నియోజకవర్గంలో ఉండడం ప్రజలు చేసుకున్న సుకృతమని ఎవరైనా ఏ సమస్య అడిగినా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యేకే సాధ్యపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాయామం, ఆహారంతో ఎముకలకు పటిష్టం



**నెల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త-వైద్యం :** కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొడక్ట్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డీఎంహెచ్‌ఓ కార్యాలయ ప్రాంగణంలో వరల్డ్ ఆస్టియోపోరాసిస్ డే(ప్రపంచ బోలు ఎముకల వ్యాధి దినోత్సవం) జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సాధన ఆరోధపెడిక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పి.అశ్విని కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆస్టియోపోరాసిస్ వ్యాధి వృద్ధాప్య వ్యక్తులలో ప్రాణాంతక నొప్పి, దీర్ఘకాలిక వైకల్యానికి ప్రధాన కారణాలలో ఒకటిగా మారిందని, 50 ఏళ్ల వయసు ఉన్న ముగ్గురు స్త్రీలలో ఒకరికి, ఐదు మంది పురుషులలో ఒకరికి ఆస్టియో పోరాటిక్ ఫ్యాక్చర్‌తో బాధపడుతున్నారని, ఆస్టియోపోరాసిస్ 2024 థీమ్ పెళుసుగా ఉండే ఎముకలకు ఇకనుంచి నో చెప్పండని, ప్రజలు వారి ఎముకలను విలువైందిగా రక్షించుకోవడానికి ప్రోత్సహించడం, నివారణ రోగనిర్ధారణ చికిత్స యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని, ఎముకలు ఆరోగ్యంగా ఫ్యాక్చర్ కాకుండా ఉండేదానికి రెగ్యులర్‌వ్యాయామం, మంచి పోషకారం, జీవనశైలిలో మార్పు, ప్రమాద కారకులకు దూరంగా ఉండటం, నిత్యం ఎముకలు పరీక్షలు చేయించుకుంటూ ఏమైనా ప్రాబ్లం ఉన్నప్పుడు చికిత్స తీసుకున్నట్లయితే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయని, దీని కొరకు తగినంత క్యాల్షియం ఉండే ఆహారం, మిత మాంసాహారం, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం, భాస్వరం మెగ్నీషియం ఉండే ఆహారం, బచ్చలి ఆకు కూరలు నిత్యం తీసుకున్నట్లయితే బోలు ఎముకలు భారిన పడకుండా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. అనంతరం జిల్లా పీహెచ్‌పీ నాయకులు డాక్టర్ పి.అశ్విన్ కుమార్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, పీహెచ్‌పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, చిట్లూరి వీరయ్య, ఉప్పలపాటి రామదాసు, ఎస్.నాగరాజు, ఎస్.మధుసూదన్‌రావు, నెల్లూరు రూరల్ మండల పీహెచ్‌పీ సభ్యులు పాల్గొన్నారు.